

# నవభూమి హైదరాబాద్

22 ఫిబ్రవరి,2025 శనివారం | పేజీలు:6

www.epaper.navabhoomi.in


## సంక్షేమమే ప్రజా
# ప్రభుత్వ లక్ష్యం

- అద్దెలు, డైట్ చార్జీలు పెండింగ్లో పెట్టవద్దు : డిప్యూటీ సీఎం భట్టి
- అటవీ భూముల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి
- ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులు హాస్టల్లో పర్యటన నిరంతరం కొనసాగేలా ప్రయత్నించండి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, నవభూమి ప్రతినిధి-** సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. సంక్షేమ శాఖలో పథకాల అమలుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సంక్షేమ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అంశాల పై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ హాస్టల్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలకు సంబంధించి అద్దెలు, డైట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. శాఖల వారీగా ఈ అంశాల్లో ఉన్న బకాయిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బకాయిలకు సంబంధించి శాఖల అధికారులు బాధ్యత తీసుకొని ఆర్థిక శాఖ నుంచి బిల్లులు ఎప్పటికప్పుడు మంజూరు చేయించుకోవాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు సంక్షేమ హాస్టలు, గురుకులాల్లో పర్యటన కార్యక్రమం నిరంతరం కొనసాగేలా సంక్షేమ శాఖ అధికారులు ఫాలో అప్ చేసుకోవాలని సూచించారు. పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ను సంక్షేమ శాఖల అధికారులు నిత్యం ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులకు గుర్తుచేసి కార్యక్రమం విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం వివిధ శాఖల నుంచి ఎస్సీ, ఎస్టీ శాఖలకు రావలసిన నిధులపై కసరత్తు చేసి సీరియస్ గా ఫాలోఅప్ చేయాలని తెలిపారు. కేంద్ర పథకాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించి నిధులు రాబట్టడంలో వేగం పెంచాలని కోరారు. ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు అటవీ హక్కుల



చట్టం కింద లక్షలాది మంది గిరిజనులకు భూ పంపిణీ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూముల అభివృద్ధికి ఎస్సీ ,ఎస్టీ శాఖల అధికారులు విద్యుత్తు, వ్యవసాయ, అటవీ, ఉద్యాన శాఖ అధికారులతో సంయుక్తంగా సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ భూముల్లో సోలార్ పవర్ ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని పెంచడం, అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు అవకాడో, వెదురు వంటి పంటల సాగుకు ప్రణాళికలు రచించి రాబోయే రెండు సంవత్సరాల్లో ఫలితాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లో నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టి ఆ వర్గాల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సంక్షేమ శాఖ అధికారులు ఆయా వర్గాల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఏ సూచన చేసిన అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఎస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఎస్టీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, ఇరిగేషన్ సెక్రటరీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

## కన్న కూతురిపై తండ్రి
# లైంగిక వేధింపులు


- పోలీసులను ఆశ్రయించిన బాలిక
- జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు కటకటాల్లోకి నిందితుడు

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (నవభూమి ప్రతినిధి):** కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కూతురిపై ఓ కామాంధుడు వావివరసలు.. కన్న పేగు బంధాన్ని మరిచి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. విషయం బయటికి చెబితే తల్లిని, తనను చంపేస్తానన్న బెదిరింపులతో ఎంతో క్షోభ అనుభవించి చివరికి పోలీసులు ఆశ్రయించిన బాలిక ఫిర్యాదుతో ఆ కామాంధుడు కటకటాల పాలయ్యాడు. ఈ ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 14వ తేదీన సైదాబాద్ పోలీస్ స్టేషన్ నుండి తండ్రి తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు బాలిక ఫిర్యాదుతో జీరో ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. ఓ కుటుంబం 7 సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం రంగారెడ్డి జిల్లా, మల్లాపూర్, ఆర్‌జికె కుర్మల్‌గూడలో కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ దంపతులకు ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా కూతురు ఓ హాస్టల్ లో చదువుతూ 2024 అక్టోబర్‌లో దసరా సెలవులకు ఇంటికి వెళ్లింది. ఆ సమయంలో ఆమెకు టైఫాయిడ్ రావడంతో ఇంట్లో ఉండిపోయింది. ఇదే అదునుగా చేసుకున్న ఆమె తండ్రి కూతురుతో దురుసుగా ప్రవర్తించడం ప్రారంభించాడు. నిద్రపోతున్నప్పుడు, ఆమెపై తండ్రి పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే, ఆమెను, ఆమె తల్లిని చంపేస్తానని బెదిరించాడు. కొన్ని నెలల పాటు తండ్రి ఆగడాలను భరించిన ఆమె తన తల్లికి జరిగినదంతా చెప్పింది. గత నెలలో ఆమె తల్లిదండ్రులు ఆర్‌జికె కుర్మల్‌గూడ నుండి ఇల్లు మారి చంపాపేట్ సమీపంలోని సింగరేణి కాలనీలోని అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. ఆమె తండ్రి ప్రతిరోజూ తన తల్లిని వేధిస్తుండగా కొన్ని రోజుల క్రితం బాధితురాలు (కూతురు) హాస్టల్ నుండి ఇంటికి వచ్చింది. ఇంట్లో పరిస్థితిని గమనించిన బాధితురాలు తన తండ్రిపై సైదాబాద్ పోలీస్ స్టేషన్లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దర్యాప్తు చేపట్టిన ఆదిభట్ల పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు

## రానున్న రోజుల్లో ప్లే జోన్లు
# మరిన్ని ఏర్పాటు చేస్తాం

- సిపి అవినాష్ మహంతి







**కుత్బుల్లాపూర్ -ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పి.యస్ ఆవరణలో ఓ ప్రైవేట్ స్కూల్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన పిల్లల ప్లేజోన్ హహహ ఫీడింగ్ రూం ను ప్రారంభించిన సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి.పి యస్ కి వచ్చే తల్లులకు,భార్యభర్తల తగాదాల్లో పియస్ కి వచ్చే పిల్లలతో పాటు పియస్ సిబ్బంది పిలల్లకు ఈ ప్లేజోన్ ఉపయోగపడుతుంది అనివచ్చే రోజుల్లో ఇలాంటి జోన్ లను మరిన్ని పియస్ లో విస్తరిస్తామంటున్న సిపి అవినాష్ మహంతి..ఈ కార్యక్రమంలో బాలనగర్ డిసిపి సురేష్ కుమార్, ఏసిపి హనుమంతు రావు, సిఐ గడ్డం మల్లేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## హెూటల్ తాజ్ బంజారాను
# సీజ్ చేసిన జీహెచ్ఎంసీ అధికారులు

- రు.1,40కోట్ల రూపాయల బకాయిలు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** బంజారాహిల్స్ తాజ్ బంజారా హెూటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హెూటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హెూటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్ఎంసీ అధికారులు 5 సార్లు నోటీసులు ఇచ్చిన హెూటల్ యాజమాన్యం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హెూటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హెూటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా హెూటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హెూటల్‌ను సీజ్ చేశారు.





హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన.. నిత్యం బిజీగా ఉండే తాజ్ బంజారా హెూటల్‌కు సెలబ్రెటీలు ఎక్కువగా వస్తుంటారు. క్రికెటర్లు ఎప్పుడు వచ్చినా ఈ హెూటల్‌లో బస చేస్తుంటారు. అలాగే దేశంలోని కీలక రాజకీయనేతలు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడే స్టే చేస్తారు. పార్టీ సమావేశాలకు అనుకూలంగా ఉండడంతో ఎక్కువ మంది ఈ హెూటల్ వైపు మొగ్గుచూపుతారు. అటాంటి హెూటల్ సీజ్ కావడం గమనార్హం..

# గురుకుల కళాశాల అధ్యాపకురాలు అనితకు డాక్టరేట్

## అభినందనలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు





**శామీర్‌పేట, ఫిబ్రవరి 21 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట (శామీర్‌పేట) లో రసాయన శాస్త్రం అధ్యాపకురాలుగా పనిచేస్తున్న కె.అనితకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈనెల 7న డాక్టరేటును ప్రకటించారు. అనిత 'ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్ అండ్ స్టెబిలిటీ ఇండికేటింగ్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ బై ఆర్- హెచ్ పి ఎల్ సి మరియు యుపిఎల్ సి' అనే అంశం పైన ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న సునీత మంజరి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. వారికి డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# పురుషోత్తంకి ఘన నివాళి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, నవభూమి ప్రతినిధి-** నిమ్స్ హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న డాక్టర్ నిర్మల భర్త,రిటైర్డ్ టీచర్ పురుషోత్తం ఈరోజు నిమ్స్ హాస్పటల్లో పరమపదించారువి వారి పార్థివదేహానికి బేగంపేట లోని వారి నివాసం లో ఘనంగా నివాళులు అర్పించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ బోయిళ్ల విద్యాసాగర్ ఎవరెస్ట్ గ్లోబల్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ కందుల గోవింద్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ,మాల మహానాడు మహిళ నాయకురాళ్ళు సరళ రమ తదితరులు పాల్గొని డాక్టర్ నిర్మల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# ఆరుట్లలో ఘనంగా జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (నవభూమి ప్రతినిధి):** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో శివ స్వాములు 41రోజు శివ దీక్ష పూర్తి చేసుకున్న సందర్భంగా శివాలయం ఆవరణలో గురు స్వామి నూక%శీ% నగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ ఇరుముడి పూజలతో శివాలయం ఆవరణలో శివ నామ స్మరణతో మారు మ్రోగింది. శివస్వాముల ఆటల పాటలతో జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెదిరె వెంకట రమణారెడ్డి, సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్ లు పాల్గొని శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివ స్వాములు వెంకట రమణారెడ్డి రెడ్డి,జంగయ్య గౌడ్ లను శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజ కార్యక్రమాల్లో శివ స్వాములు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే గంగుల తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు తమ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మహా కుంభమేళ సందర్భంగా వారు ప్రయాగరాజ్ (అలహాబాద్)వద్ద త్రివేణి సంగమంలో గురువారం పుణ్య స్నానాలాచరించి దేశ ఆధ్యాత్మిక రాజధాని, మోక్షానికి పుట్టినిల్లు, హిందువులకు పరమ పవిత్రమైన పురాతన కాశీ పట్టణానికి (వారణాసి,బనారస్) చేరుకున్నారు.కాశీ విశ్వనాథ స్వామి వారిని శుక్రవారం ఉదయం వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర,వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు వెంకటేశ్వర్లు -ఉమా మహేశ్వరి, గుండాల కృష్ణ (ఆర్జేసీ) -కవిత, గంగుల శారద,గంగుల గీతాదేవి,గంగుల సునీత, గంగుల కమలాకర్ - రజిత,శీలం సత్యనారాయణ-లక్ష్మీ, డాక్టర్ జే.ఎస్.వెంకట్-సునీత,పారా నాగేశ్వర్ రావు -సులోచనారాణి, మహంకాళి భుజంగ రాజశేఖర్ -దేవీ స్వరూపారాణి,చీపిరిశెట్టి శంకర్-అరుణలతలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే, సంగిశెట్టి పద్మ, మరికల్ పోత సుధీర్ కుమార్,బోరిగం విజయ్,వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు శివ ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, తోట పుష్పలత, మామిడి స్వర్ణలత,గంగుల శ్రేయా, గంగుల జాహ్నవి,గంగుల హరిహరన్ సాయి తదితరులు కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నారు.వీరంతా విశ్వనాథుడికి ప్రత్యేక చేసి,వేద పండితుల ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం పవిత్ర గంగానదిలో పడవపై కొద్దిసేపు విహరించారు.

కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలి: ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగులలి తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తమ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు,జనహృదయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ విశ్వనాథ స్వామిని ప్రార్థించారు.

# ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి-** వసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ సంచాలకులు మాట్లాడుతు, గత 5 సంవత్సరాలలో అత్యధికంగా 2022-23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉన్నదని, దానిని ప్రామాణికంగా తీసుకొని, అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేటట్టు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి ఇప్పటిదాకా కేంద్రం నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రణాళికలు ఇవ్వగా, కేవలము 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కాబడినదని, ఇదే విషయాన్ని సీజన్ ఆరంభములో కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లగా, మన రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పుడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం నుండి భరోసా వచ్చినప్పటికి కేవలం ఫిబ్రవరి మాసములోనే 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం జరిగిందని తెలిపారు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్1 న ప్రారంభనిల్వలు 3.08 లక్షల మెట్రిక్ టన్నులను జాగ్రత్తగా సరఫరా చేస్తు, రాష్ట్రం మొత్తం మీద రైతుల అవసరాలకు తగ్గట్టు ఇప్పటిదాకా సరఫరా చేయడం జరిగిందని, ఇకముందు కూడా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1.30 లక్షల మెట్రిక్ టన్నులను అవసరాల మేరకు ఆయా జిల్లాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో మన రాష్ట్రానికి ఈ నెలలో రావాల్సిన యూరియాను వెంటనే ఇతర కంపెనీల ద్వారా సరఫరా చేయుటకు ఈ రోజు కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రి వర్యులను లేఖ ద్వారా తిరిగి కోరడం జరిగింది. మన రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను సరఫరా చేయుటకు కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, కావున రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి అవసరం మేరకే కొనుగోలు చేయాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి వర్యులు రైతులను కోరడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు గోపి, కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలి

- టీజీకాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య
- తుర్కయంజాల్ ఎఫ్ఎసీఎస్ రూ. 8 లక్షల పన్ను చెల్లింపు



**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 21 (నవభూమి ప్రతినిధి):** ప్రతి ఒక్కరూ సకాలంలో ఇంటి, స్థిరాస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని తెలంగాణ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, హైదరాబాద్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలోని తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం తమకు చెందిన 10 ఆస్తులకు సంబంధించి మున్సిపల్ పన్ను రూ. 8,66,604 చెక్కును సంఘం కార్యదర్శి వై రాందాస్ తో కలిసి మున్సిపాలిటీ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల ద్వారానే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రతి పౌరుడు సకాలంలో పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం ఆస్తులకు సంబంధించిన పన్నులను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణపేట మెడికల్ కాలేజీలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, నవభూమి ప్రతినిధి-** మారుమూల ప్రాంతంలో ఒక మెడికల్, పారామెడికల్, నర్సింగ్ కాలేజీ ప్రారంభించుకోవడం సంతోషం గతంలో కేంద్రం తిరస్కరించినా.. మా మంత్రి, అధికారులు తీవ్రంగా ప్రయత్నించి ఎనిమిది మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకొచ్చారు మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం కాలేజీలో పూర్తి స్థాయి మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది వీటిని మీరు సద్వినియోగం చేసుకోవాలి నిజమైన పేదవాడికి సంక్షేమం చేరినప్పుడే అభివృద్ధి జరిగినట్లు అని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారు మీ అవసరాలపై అవగాహన ఉన్నవారే మీ ఎమ్మెల్యేగా ఉన్నారు పేదలకు విద్య అందుబాటులోకి తీసుకురావడానికి మా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది డాక్టర్ వృత్తి ఒక ఉద్యోగం కాదు%ేె% ఒక బాధ్యత మీరంతా గొప్ప డాక్టర్లుగా రాణిస్తే రాష్ట్రానికి మంచి సేవలు అందించగలరు యాభై ఏళ్లు ఇక్కడి ప్రజలకు సేవలందించిన చిట్టెం నర్సిరెడ్డి పేరు ఈ కాలేజీకి పెట్టడం సముచితం అని నేను భావిస్తున్న ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మా అధికారులకు సూచిస్తున్నా

# దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి దర్శనం







**హైదరాబాద్, ఫిబ్రవరి 21, నవభూమి ప్రతినిధి–** దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి , జూపల్లి కృష్ణారావు,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి

# పేదల ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించాలి

## ఎమ్మెల్యే మల్‌రెడ్డిని కలిసిన సిపిఎం నాయకులు

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (నవభూమి ప్రతినిధి):** రామోజీ ఫిలిం సిటీలో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించాలని సీపీఎం నాయకులు స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ.. రామోజీ కబ్జా చేసిన ఇండ్ల స్థలాలను పేదలకు ఇవ్వాలని కోరారు. గత 17 సంవత్సరాలుగా ప్రభుత్వమే ఇచ్చిన ఇళ్ల స్థలాలలోకి పేదలు అడుగు పెట్టకుండా అడ్డుకుంటున్న రామోజీ సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్ల పట్టాలు ఇచ్చిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందే విధంగా చొరవ చూపాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రామోజీ గ్రూపు సంస్థలతో చర్చించి పేదలకు ఇళ్ళ పట్టాలు అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సామెల్, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, పంది జగన్, మండల కమిటీ సభ్యులు ఆమనగంటి వెంకటేష్, సిహెచ్ నరసింహ, ఏ. నరసింహ, నాయకులు మాదుగుల కరుణాకర్ రెడ్డి, పి.యాదయ్య, జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ కళాకారుల ఏకాభిప్రాయ తీర్మానాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, నవభూమి ప్రతినిధి–** 20న నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లో జరిగిన 33 జిల్లాల ఇన్చార్జిల సమావేశంలో జిల్లాలకు సంబంధించిన ఇన్చార్జిలు ప్రత్యక్షంగా పాల్గొనడం జరిగింది. కొంతమంది పరిస్థితుల దృష్ట్యా రాలేకపోయిన కూడా ఫోన్లో వారి ఆలోచనలను అభిప్రాయాలను తెలియజేశారు. వచ్చిన అందరి సమక్షంలో భవిష్యత్ కార్యాచరణ ఈ క్రింది విధంగా ఏకాభిప్రాయంతో తీర్మానించడం జరిగింది.

1. ఇంతవరకు నిరుద్యోగ కళాకారుల కోసం ముందుండి నడిపించిన రాష్ట్ర కమిటీ పెద్దలందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ వారిపట్ల గౌరవభావం కలిగివుండటం.

2. ఖమ్మం వరద బాధితులకు సంబంధించిన డబ్బుల విషయంలో విచారణ చేపట్టడం.

3.జరిగిన పరిణామాల నేపధ్యంలో 5 గురు పెద్దల మధ్య సమన్వయ లోపం ఉన్నందున సభ్యులు అయోమయానికి గురికాకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయే

సదుద్దేశంతో జిల్లాల ఇన్చార్జిలే యాక్షన్ కమిటీగా ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేయడం.

4. యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రెండు లేదా మూడు రోజులలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని, సంబంధిత శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ జూపల్లి కృష్ణారావు ని సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ని కలవడం .

5. మార్చి 2.వ తారీఖున హైదరాబాదు కేంద్రంగా నేర్నాల కిషోర్ అన్న,చక్రాల రఘు అన్న,అనువోజు వెంకటేశం దరువు అంజన్న, నకిరేకంటి కిరణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమ సంఘాల నేతలు,ప్రజా సంఘాల నేతలు రాష్ట్రంలో పేరు పొందిన కళా నేతలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి,తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల సాధనకై నిరుద్యోగ కళాకారుల "ఆకలి పాట"సభ నిర్వహించడం.

6. మార్చి బడ్జెట్ లోపు అసెంబ్లీ సమావేశాల్లో సారధి ఉద్యోగాల బిల్లు పెట్టడం కోసం దశలవారీగా ఉద్యమ కార్యాచరణ రూపకల్పన లో భాగంగా ఈ క్రింది కార్యక్రమాలు చేయుట.

: ఆయా నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలను కలిసి అసెంబ్లీలో నిరుద్యోగుల ఉద్యోగాల గూర్చి మాట్లాడమని వినతి పత్రాలు ఇవ్వడం.

9. చివరి అస్త్రంగా బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లి తీర్మానం చేసి సాంస్కృతిక శాఖకు కేటాయించే బడ్జెటును పెంచే విధంగా"లిఛలో అసెంబ్లీ" కార్యక్రమానికి పిలుపునివ్వడం .

ఇప్పటినుంచి ఉద్యమ సారధ్య బాధ్యతలు పూర్తిగా జిల్లాల ఇన్చార్జులు తీసుకుంటూ జరిగే అన్ని కార్యక్రమాలకు ఐదుగురు గౌరవ పెద్దలను ముఖ్య అతిథులుగా పిలుచుకొని కార్యక్రమాలను కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలియజేస్తూపై తీర్మానాలన్నీ ఇన్చార్జిల ఏకాభిప్రాయంతో తీర్మానించడం జరిగింది

# కులగణన సర్వేలో ప్రతిఒక్కరూ నమోదు చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)** కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ42 శాతం రిజర్వేషన్లకు ఎన్నికల్లో,విద్యా ,ఉపాధి అవకాశాల్లో చట్టబద్దత కల్పిస్తాం,ఇది చారిత్రాత్మక,సాహసోపేత నిర్ణయం,కుల గణన సర్వేలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా మారుతుంది . మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమమేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మండల,మేడ్చల్ పట్టణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం కుల గణన సర్వేలో పాల్గొనని వారి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని కుల గణన సర్వేలో పాల్గొనని వారిని సర్వేలో పాల్గొని సమాచారం ఇచ్చేలా బీసీ సంఘాల నేతలు కృషి చేయాలనికులాల వారిగా ఎక్కడ లెక్కలు బయటకి ఇవ్వలేదు..బయట వస్తున్న కులాల వారి లెక్కలు పూర్తిగా తప్పు కావాలని ప్రతిపక్షాలు కులాల లెక్కలు ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ప్రజా ప్రభుత్వం కుల సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం ఇస్తూ ఈనెల 19



నుండి 28 వరకు అవకాశం ఇవ్వడం పట్ల బీసీ సంఘాల నేతలు,మేధావులు ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేశారని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడంలో భాగంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా ఉపాధి అవకాశాల్లో చట్టబద్దత కల్పిస్తామని నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ సంఘాలు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపామని కుల గణన సర్వేలో పాల్గొనని వారు ఈ నెల 28వ తేది లోపు ఈ యొక్క సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలిపారు

# జర్నలిస్టుల ధర్నాను జయప్రదం చేయాలి

**■ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్**

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న జరగనున్న కలెక్టరేట్ వద్ద ధర్నానుజర్నలిస్టులు జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్ల స్థలాలు. అక్రిడిటేషన్ కార్డులు. హెల్త్ కార్డులు. పెన్షన్ స్కీమ్. చిన్న. మధ్యతరగ పత్రికలకు గుర్తింపు. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్లను గత దశాబ్ద కాలంగా జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు పెడుతున్న పాలకులు పెడచెవిన బెడుతూ జర్నలిస్టుల సమస్య లనపరిష్కరించకుండా కాలం గడుపుతున్నారని విమర్శించారు. 2014 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నించకుండా దాటవేస్తూ వచ్చిందని తప్పుపట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి. అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను గుర్తుంచుకొని వాటిని



పరిష్కరించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న భారీ ధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# జంతువుల రక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నాం

**■ ఫారెస్ట్ డివిజనల్ అధికారి మంజుల**

**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 21:** రాబోయే వేసవికాలంలో జంతువుల రక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నామని ఫారెస్ట్ డివిజనల్ అధికారి మంజుల తెలిపారు. ఏన్కూర్ లో ఏర్పాటు చేసిన వెదురు డిపో వద్ద శుక్రవారం వేలంపాట నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వెదురు కర్రలు పాటల ద్వారా పాడేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి రైతులు వచ్చి వెదురు కర్రలు వేలం పాటలు పాల్గొంటున్నట్లు తెలిపారు. వెదురు కర్రలను నరికేందుకు పక్క రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువచ్చి వారికి అన్ని సదుపాయాలు కల్పించి కర్రలను నరికించి సైజుల వారీగా వెదురు డిపోకు తరలిస్తామని తెలిపారు. రైతులు పాటలు ద్వారా పాడుకొని వ్యవసాయ పనుల నిమిత్తం వాడుకుంటారని తెలిపారు. అదేవిధంగా పరంజీలు, హోర్డింగ్ లు, బుట్టలు, తట్టలకు రైతులు వాడుకుంటారని అన్నారు. జంతువుల రక్షణకు ప్రత్యేకంగా నీళ్లు నిల్వలు చేస్తున్నామన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్యామల యాంకర్‌ను కలిసి, కుత్బుల్లాపూర్ వైఎస్ఆర్ పార్టీ నాయకులు సౌత్ గోపాల్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్యామల యాంకర్ ని. గండిపేట ప్రాంతం తన నివాసంలో కలిసిన. వైఎస్ఆర్సిపి నాయకులు. కుత్బుల్లాపూర్. నియోజకవర్గం. సాతాల గోపాల్. శ్యామల మాట్లాడుతూ కష్టపడి ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని. మీరు చేసే కార్యక్రమాలను. పార్టీ అధినేత. వైయస్ జగన్మోహన్ రెడ్డి . దృష్టికి తీసుకెళ్తానని. చెప్పడం జరిగింది

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు వివాహ వేడుకలు పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# టేకులపల్లి మండలంలో గాలి వాన బీభత్సం

## నేలకొరిగిన వందల ఎకరాల మొక్కజొన్న పంట

**టేకులపల్లి ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి :** ఎలాంటి సడి చప్పుడు లేకుండా గాలి వాన శుక్రవారం బీభత్సాన్ని సృష్టించింది. అకాలంగా వచ్చి పడిన బీభత్సానికి రైతన్నలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వందల ఎకరాల్లో ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట నేల వాలింది. దాంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలోని బేతంపూడి పంచాయతీ, కుంటల పంచాయితీ, టేకులపల్లి పంచాయితీ, సులానగర్, ముత్యాలపాడు పంచాయతీలతో సహా అనేక గ్రామాల్లో మొక్కజొన్న పంట తీవ్రంగా నష్టపోయింది. అనుకోకుండా వచ్చిన వాన గాలి దుమారానికి పంట నష్టమే కాకుండా గ్రామాల్లో అనేక చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే విద్యుత్ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాను అందించగలిగారు. మొక్కజొన్న పంటతో పాటు మిర్చి పంటకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. కోసి కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి



తడిసి పోయింది. దాంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని మొక్కజొన్న, మిర్చి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు ఏక గొంతుకతో ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

- ఎన్నికైన మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్
- పోటీ నుంచి తప్పుకున్న బీఆర్ఎస్ పార్టీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 21:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల నుండి బీఆర్ఎస్ పార్టీ తప్పుకోవడంతో ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. సరిపడా బలం లేకపోవడంతో బీఆర్ఎస్ నుండి నామినేషన్ వేసిన ఇద్దరు కార్పొరేటర్లు పోటీ నుంచి తప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడుగురు కార్పొరేటర్లు, ఎంఐఎంకు చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో చోటు సంపాదించుకుంది. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని నూతన సభ్యుడిగా ఎన్నికైన మాదాపూర్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. తనపై నమ్మకంతో ఎంపిక చేసినందుకు



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశంలో, మంత్రుల నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలియజేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, నియోజకవర్గం పరిధిలోని కాలనీలు, బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# శేరిలింగంపల్లిలో వరద ముంపునకు పరిష్కారం

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- రూ.79.58 కోట్ల వ్యయంతో నాలాల విస్తరణ

**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 21:** వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో రూ.79 కోట్ల 58 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాలాల విస్తరణ పనులు పూర్తయితే శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. గఫూర్ నగర్ నుండి దుర్గం చెరువు వరకు రూ.11.55 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాల విస్తరణ పనులకు కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభిస్తుందని, వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా చూడాలని పిఎసి చైర్మన్ గాంధీ సూచించారు. జనార్దన్ హిల్స్ నుండి యూరో కిడ్స్ స్కూల్ వరకు రూ.13 కోట్ల 86 లక్షలతో వరద నీటి కాల్వ నిర్మాణం, గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు రూ.6 కోట్ల 80 లక్షలతో ఆర్సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణం, పటేల్ చెరువు నుండి గంగారం చెరువు వరకు రూ.18 కోట్ల 92 లక్షలతో ఆర్సిసి బాక్స్ డ్రైన్ నిర్మాణం, నల్లగండ్ల చెరువు నుండి భెల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల



వరకు రూ.28 కోట్ల 45 లక్షలతో ఆర్సిసి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఏ చిన్న సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పిఎసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియజేసారు. ఈ శంకుస్థాపనకు ఎస్ఎన్డీపీ విభాగం డీఈ రాజు, ఏఈ నిఖిల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, శ్రావణ్ యాదవ్, ఊట్ల దశరథ్, రజనీకాంత్, శ్రీనివాస్, కావూరి అనిల్, నరేష్, వినయ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే.. కాప్రా ప్రెస్ క్లబ్ విధానం

- ప్రతి సభ్యునికి రూ.5 లక్షల వ్యక్తిగత భీమా సదుపాయం
- ప్రతి జర్నలిస్టుకు ఐదు లక్షల రూపాయల కార్పస్ ఫండ్‌కు ఏర్పాటే లక్ష్యంగా అడుగులు
- ప్రతి నెలా జర్నలిస్టుల జీవన విధానంపై సమావేశం
- కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా పటేల్ నరసింహ, కిరణ్ కుమార్

**కాప్రా,ఫిబ్రవరి 21(నవభూమి న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్(489/2020) నిరంతరం కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ,కిరణ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం సీనియర్ జర్నలిస్టులు బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్ ల అధ్యక్షతన కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకొని సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పడిన కాప్రా ప్రెస్ క్లబ్ ను కొందరు తమ వ్యక్తిగత,స్వార్థ ప్రయోజనాలకి వినియోగించు కుంటున్నారని పలువురు జర్నలిస్టులు విమర్శించారు. ఈ సమావేశంలో కాప్రా ప్రెస్ సభ్యులై ఉండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఐదు లక్షల రూపాయలు వ్యక్తిగత భీమా తీసుకురావాలని నిర్ణయించారు. అదే విధంగా కాప్రా ప్రెస్ క్లబ్ కు రూ. 5 లక్షల రూపాయల వరకు కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు. కాప్రా ప్రెస్ క్లబ్ పరిధిలోని జర్నలిస్టుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని,ప్రతి నెల జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేసుకొని సాధక బాధకాలపై చర్చించుకోవాలని పలువురు జర్నలిస్టులు నూతన కమిటీకి సూచించారు. కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీలో అధ్యక్షులు పటేల్ నరసింహ యాదవ్ (నవతెలంగాణ), ఉపాధ్యక్షులు జి.రోజారాణి, వెంకటాపురం రవి,దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్ రావు (విజన్ ఆంధ్ర) ,సహాయ కార్యదర్శిలు డి.శ్రీనివాసరావు, జి.కె. ఆంజనేయులు, కోశాధికారి యాటరాజు, కార్యవర్గ సభ్యులుగా గంగికృష్ణ, వి.రామచంద్ర మూర్తి,ఎన్. నరేష్ నాయి, సలహాదారులుగా బెలిదే అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి, గుమ్మడి హరిప్రసాద్, ముత్యం ముఖేష్ గౌడ్, జి. శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా సర్వసభ్య సమావేశం ఎన్నుకున్నారు. త్వరలోనే కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం చేపట్టాలని అందుకు ముఖ్య అతిధులుగా ఎంపీ, ఎమ్మెల్యే,పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాప్రా సర్కిల్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను ఆహ్వానించాలని నూతన కాప్రా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు నిర్ణయించారు



## గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యలయం వర్ద చలివేద్రం ప్రారంభం




**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం రంగారెడ్డి నగర్ గాంధీనగర్లో వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చుడానికి చలివేంద్రాన్ని ప్రారంభారు. 127డివిజన్ గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యలయం వర్ధ పలువురికి అందుబాటులో ఉండేలా చల్లని నీరు పజల దాహర్తిని తీర్చుటకు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి చోరవతో 127 డివిజన్ మైనారిటి సెల్ అధ్యక్షులు మొహ్మద్ ఉస్మాన్ ఆఫీస్ దగ్గర వారు పెట్టినటువంటి చలివేంద్రం ఏర్పాటు ఈ కార్యక్రమంలో. ఈసందర్భంగా మొహ్మద్ వొస్మాన్ మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగునీటీ అవసరం చాలా వుంది. మానవసేవా నీమీత్తం ప్రజలు దాహర్తని తీర్చుటకు చలి వేంద్రం ఏర్పాటు చేయటం నాఅదృష్టం అని తెలియజేశారు. కార్యక్రమం లో 127 డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాజా మియా ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్‌కు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామివార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం కరపత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, దేవాలయ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు శంకరప్ప, కోశాధికారి వి. ప్రశాంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి, పాండురంగం గుప్త, నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ బ్లూమ్

**పాల్వంచ ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీ లో గల శ్రీ చైతన్య స్కూల్లో శుక్రవారం ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొని వారి వారి పిల్లల చేత సన్మానింపబడి వారిచ్చిన బహుమతులను స్వీకరించారు. కుటుంబ విలువలు తెలియజేసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు పెద్దల విలువలో తెలుసుకుని వారిని గౌరవించాలన్నారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ మధు, సి ఇన్చార్జ్ నాగబాబు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు గాను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ప్రత్యేకంగా అభినందించారు.

# తెలంగాణ సాహిత్య అకాడమీలో, మాతృభాషా దినోత్సవ సదస్సు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, నవభూమి ప్రతినిధి-** తెలుగులో చాలా మాండలికాలు ఉన్నాయని, కుటుంబంలో మాట్లాడే తెలుగుకు, తెలంగాణ పల్లెల్లోని ఇండ్లలో మాట్లాడే తెలుగుకు, పాఠశాలలో బోధించే ప్రామాణిక తెలుగు మాధ్యమానికి చాలా తేడా ఉందని ప్రముఖ కవి యాకూబ్ అన్నారు. మనిషి మాట్లాడే భాష ప్రతి మనిషికి సాంస్కృతిక హక్కు అని ఆయన చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ఈరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి వివిధ రంగాలకు చెందిన పలువురు భాషా, సాహితీవేత్తలతో అకాడమీ కార్యదర్శి బాలాచారి ఆధ్వర్యంలో ఓ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనేకమంది సాహితీవేత్తలు అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ భాషా బోధనలో తెలుగు విద్యార్థుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, అలాగే మన యాసలను కాపాడుకోవాలని చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తల వారి వారి అభిప్రాయాలు సూచనలను ఒక నివేదికగా ప్రభుత్వానికి సమర్పించాలని కార్యదర్శి బాలాచారి కి సూచన చేశారు. యునెస్కో నిర్ణయం ప్రకారం ప్రతిఏటా ఫిబ్రవరి 21వ తేదీ మాతృభాషా దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచార్య టి. గౌరీ శంకర్ మాట్లాడుతూ మాతృభాషా దినోత్సవం నేపథ్యాన్ని మాతృభాషల పరిస్థితిని, రోజురోజుకు దిగజారిపోతున్న తెలుగు స్థితిని వివరించారు. ప్రపంచంలో ఇప్పటికే అంతరించిపోయిన, ప్రస్తుతం కనుమరుగవుతున్న అనేక భాషల గురించి గణాంకాలతో సహా తెలియజేశారు. ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి మాట్లాడుతూ దేశంలో ఉన్న అనేక గిరిజన జాతుల ఆదివాసీ భాషలు అంతరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సాహితీవేత్త కాలువ మల్లయ్య మాట్లాడుతూ భాషలు బతకాలంటే బోధనే ప్రధానమని పేర్కొన్నారు. ప్రముఖ మానసిక శాస్త్రవేత్త డాక్టర్ వీరేందర్ మాట్లాడుతూ మాతృభాష వల్లనే మనిషిలో సహనుభూతి పెరుగుతుందని చెప్పారు. జూపాక సుభద్ర మాట్లాడుతూ వయసు, జెండర్, వృత్తుల పరంగా వివిధ ప్రాంతాల్లో భాష మారుతుంది అన్నారు. భాషావేత్త విమల మాట్లాడుతూ భాషను పరిరక్షించడం కాదు, భాష పట్ల అటెన్షన్ ఉండాలన్నారు. డాక్టర్ కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ భాషాభివృద్ధికి ప్రభుత్వాలు పూనుకుని నిధులిచ్చి ప్రోత్సహించాలని చెప్పారు. ప్రొఫెసర్ బాణాల భుజంగారెడ్డి మాట్లాడుతూ భాష అనేక పదాలను కలుపుకుని అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇందుకు ప్రభుత్వాలు పూనుకొని భాష పైన ప్రత్యేక నిఘంటువును రూపొందించాలని, అంతేకాకుండా అవసరమైన వ్యాకరణాలు రాయించాలని అన్నారు. సంస్కృత పండితుడు సంగనభట్ల నరసయ్య మాట్లాడుతూ తెలుగులో సంస్కృతం ప్రాముఖ్యతని కాదనలేమని చెప్పారు. మాతృభాష బతకాలంటే మరో ఉద్యమం రావాలి అన్నారు. నాలేశ్వరం శంకర్ మాట్లాడుతూ భాషా ఉద్యమాలు జరగవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాషావేత్తలైన దొరవేటి చెన్నయ్య, యువకవి తిరునగరి శరత్ చంద్ర, చింతపట్ల సుదర్శన్, డా.సగిలి సుధారాణి చంద్రప్రకాశ్ రెడ్డి, కోదాటి అరుణ, ఆనందచారి, సీతాలక్ష్మి పలువురు భాషా, సాహితీవేత్తలు పాల్గొన్నారు

# మంత్రి ఉత్తమ్ చొరవతో కేఆర్‌యంబి సమావేశం

- కేంద్ర జలవనరుల శాఖామంత్రి పాటిల్‌తో భేటీ సానుకూల స్పందన
- కేఆర్‌యంబి నిబంధనల ఉల్లంఘనపై చర్చ
- సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా
- సమావేశానికి డుమ్మా కొట్టిన ఏపి సర్కార్






**హైదరాబాద్, ఫిబ్రవరి 21, నవభూమి ప్రతినిధి-** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మొదలైన కృష్ణా నది జలాల వివాదం పరిష్కారానికి గాను శుక్రవారం రోజున కే. యం.ఆర్.బి రంగంలోకి దిగింది. ఇటీవల రాజస్థాన్ లో జరిగిన జాతీయ నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సులో పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకుని కేంద్ర జలవనరుల శాఖామంత్రి సి.ఆర్.పాటిల్ తో పాటు కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జీ తో భేటి అయిన విషయం విదితమే. ఈ నేపద్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభ్యర్థన మేరకు రంగంలోకి దిగిన కేంద్రం వివాదం పరిష్కారానికి గాను కే.ఆర్.యం.బి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అందులో భాగంగా నేడు హైదరాబాద్ లో కే. యం.ఆర్.బి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సంబంధిత అధికారులు హాజరు కావాలంటూ సూచించింది.

కే. ఆర్. యం. బి సూచనల మేరకు తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహులు బొజ్జా ఇ.ఎన్.సి అనిల్ కుమార్ తో పాటు నల్లగొండ జిల్లా సి.ఇ అజయ్ కుమార్ లు హాజరై ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలు అక్రమ వినియోగం పై సమగ్రంగా వివరించారు.వాటాను మించి నీటి వినియోగాన్ని వాడుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కట్టడి చెయ్యాలని వారు కే. ఆర్.యం.బి ముందు తెలంగాణా రాష్ట్రం తరపున తమ తమ వాదనలు వినిపించారు. అయితే వివాదం పరిష్కారానికి గాను రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాల్సి ఉండగా ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గైర్ హాజరు అయ్యింది అక్రమనీటివినియోగాన్నినిలువరించాల్సిందే నీటిపారుదల ముఖ్య కార్యదర్శిరాహుల్ బొజ్జా ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలించుకపోతున్న నీటిని కే. ఆర్.యం.బి కచ్చితంగా నిలువరించాల్సిందే నని రాష్ట్ర నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా డిమాండ్ చేశారు. ఈ మేరకు కే. యం.ఆర్ .బి సమావేశంలో పాల్గొన్న ఆయన కే.ఆర్. యం.బి చైర్మన్ అతుల్ జైన్ కు లిఖిత పూర్వకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న దొరణిపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు శ్రీశైలం తో పాటు నాగార్జున సాగర్ నుండి నిబంధనలను ఉల్లంఘించి తరలించుకు పోతున్న నీటిని తక్షణమే నిలిపివేయాలని ఆయన కోరారు. కే. ఆర్. యం.బి రికార్డుల ప్రకారమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తనకున్న హక్కులను మించి నీటిని వినియోగించుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నీటిని వినియోగించుకుంటున్న అంశాన్ని 2024 నవంబర్ నుండి ప్రతినెల కే. ఆర్.యం.బి కి తెలంగాణా నీటిపారుదల శాఖా ఇ. ఎన్.సి లేఖల రూపంలో ఫిర్యాదు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయినా కే. ఆర్.యం.బి ఏ రోజూ పట్టించుకోకుండా ఉపేక్షించడంతో ఇప్పుడు ఈ సమస్య జఠిలంగా మారిందన్నారు ఉమ్మడి జలాశయాల నుండి ఏకపక్షంగా నీటిని తరలించుకుని పోయే హక్కు ఆంధ్రప్రదేశ్ కు ఎక్కడి దని ఆయన సూటిగా ప్రశ్నించారు అంతే గాకుండా ఈ సంవత్సరం మే నెల మాసంతానికి గాను తెలంగాణా రాష్ట్రానికి త్రాగునీరు,సాగునీరు 107 టి.యం.సి ల నీటి అవసరాన్ని ఆయన వివరంగా చైర్మన్ కు వివరించారు. తద్వారా కృష్ణా పరివాహక ప్రాంతంలోని 13 లక్షల ఎకరాలలో వేసిన రబీ పంటలను కాపాడడంతో పాటు,కృష్ణా బేసిన్ పరిధిలోని రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్,ఖమ్మం జిల్లాలకు చెందిన రెండుకోట్ల మంది ప్రజల దాహార్తిని తీర్చాలని కే. ఆర్.యం.బి చైర్మన్ కు రాసిన లేఖలో రాహుల్ బొజ్జా స్పష్టం చేశారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 650 టి.యం.సి ల నీటిని వినియోగించుకుందన్నారు.కాగా తెలంగాణా రాష్ట్రం కేవలము 225 టి.యం.సి ల నీటిని మాత్రమే వినియోగించుకుంది. రాష్ట్ర విభజన తరువాత 2014-15 లో రెండు తెలుగు రాష్ట్రల మధ్యన కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 66:34 కాగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందాన్ని ఉల్లంఘించి 75:25 నిష్పత్తి లో వాడుకుందని ఆయన తెలిపారు ఇప్పటికే తెలంగాణా ప్రాంతానికి అవసరమైన త్రాగు,సాగు నీటి వివరాలను మీకు సమగ్రంగా వివరించామని ప్రస్తుతం తెలంగాణాకు అవసరమైన 116 టి.యం.సి ల నీటిని అందించాలని,వాటిలో యం.జి.కే. ఎల్.ఐ.ఎస్ కు 24 టి.యం.సి లు ఎన్.ఎస్.ఎల్.సి కి 58 టి.యం.సి లు,ఏ.యం ఆర్.పి కి 34 టి.యం సి లు జూన్ మాసంతానికి అవసరం ఉంటాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 72 టి.యం.సి ల నీటిని వినియోగించుకునేందుకు తక్షణమే విడుదలకు ఉత్తర్వులు జారీ చేయాలని రాహుల్ బొజ్జా కోరారు.

## ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలి





**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ కమిషనర్ ఎన్ .వెంకటేశ్వర్ నాయక్ ఆస్తి పన్ను వసూలు లో భాగంగా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల నందు టాక్స్ కలెక్షన్ పనితీరును పరిశీలించినారు, మొండి బకాయిలు ఉన్న వారిని విచారించి ఆస్తిపన్ను కట్టించాలని సూచించారు. అదేవిధంగా అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్, లేకుండా చూడాలని, షాపులు, హెూటల్స్ రెస్టారెంట్లు, బిజినెస్ చేసేవారు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు జవాన్లు పాల్గొన్నారు

## శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)–** జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల 27వ నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా రూపొందించిన బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు.ఈ కార్యక్రమంలో గొరిగే బాలప్ప, ఎల్లప్ప, జీతయ్య, వెంకటేష్, ఆంజనేయులు గొరిగే బాల మల్లేష్, కాలే నగేష్, కోట బాల మల్లేష్, కాలే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు సంవత్సరాల అరుణ్ లిఫ్టులో ఇరుక్కుపోయాడు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, నవభూమి ప్రతినిధి–** ఆరు సంవత్సరాల అరుణ యాదృచ్ఛికంగా లిఫ్టులో ఇరుక్కుపోయాడు ఇరుక్కుపోయాడు అంటే లిఫ్ట్ డోర్ కి కాంక్రీట్ కి మధ్యలో పొట్ట దగ్గర టోటల్ కంప్రెసర్ అయిపోయింది ఇట్లాగ కనీసం రెండు గంటల పాటు పొట్ట నొక్కి పట్టి హాఫ్ బాడీ పైన ఆ బాడీ కింద ఉండటం జరిగింది కాంక్రీట్ డ్రిల్ చేసి రెండు గంటలు శ్రమించి 108 వచ్చి సిపిఆర్ చేసి నీలోఫర్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది నాలుగున్నర గంటలకి నెలపర్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. హుటాహుటిని సూపర్ ఓపి దగ్గరికి వెళ్లి ఇమ్మీడియేట్గా ఇన్స్ట్రక్షన్స్ ఇస్తూ పేషెంట్ ని స్టెబిలైజ్ చేస్తూ రెండు చేతులకి గ్లూకోజ్ ఎక్కిస్తూ ఆక్సిజన్ పంప్ చేస్తూ ఆపరేషన్ థియేటర్ కి తీసుకుని వెళ్లారు ఆపరేషన్ అయి అంతవరకు సూపర్నెంట్ రవికుమార్ అక్కడే ఉండి తర్వాత వెంటిలేటర్ మీద పెట్టడం జరిగింది ప్రస్తుతం పేషంట్ పరిస్థితి అంత బాగాలేదు అని మీడియాకి సూపర్నెంట్ నీలోఫర్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ చెప్పారు ఈ కార్యక్రమంలో నాంపల్లి శాసనసభ్యులు మహమ్మద్ మాజీద్ హుస్సేన్ పాల్గొన్నారు

## 127డివిజన్ గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద చలివేద్రం ప్రారంభం



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)–** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ గాంధీనగర్ లో వేసవి లో సూర్యభాగవానుని ప్రతాపనికి తాలలేనటువంటీ మనుషుల, పశువులు, శతకోటి జీవరాశులు. ఇటువంటీ సమయం దృష్టిలో పెట్టుకొని మానవసేవాలో భాగంగా నిత్యం రాద్దీగావుండే 127డివిజన్ గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యలయం వర్ధ పలువురికి అందుబాటులో ఉండేలా చల్లని నీరు పజల దాహర్తిని తీర్చుటకు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి చోరవతో 127 డివిజన్ మైనారిటి సెల్ అధ్యక్షులు మొహ్మద్ ఉస్మాన్ ఆఫీస్ దగ్గర వారు పెట్టినటువంటి చలివేదనం పారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు మహమ్మద్ మైజ్ చేతులమీదుగా చలి వేంద్రం ప్రారంభించారు. ఈసందర్బంగా మొహ్మద్ వొస్మాన్ మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగునీటీ అవసరం చాలా వుంది. మానవసేవా నీమీత్తం ప్రజలు దాహర్తని తీర్చుటకు చలి వేంద్రం ఏర్పాటు చేయటం నాఅదృష్టం అని తెలియజేశారు. కార్యక్రమం లో 127 డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాజా మియా ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు,మరియు మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రధాత బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు పలు ఆహ్వానాలు, వినతులు

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 21:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు, వినతి పత్రాలు అందజేశారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్నామని అన్నారు.







## శ్రీశ్రీశ్రీ దసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవ, జాతర మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ







**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 21: (నవంబర్ ఫ్రిబవరి)** ఫనియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో ఈరోజు శ్రీశ్రీశ్రీ దసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవ జాతర మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ .ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ దాసాంజనేయ స్వామి వారి జాతర కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మన్ మిద్దేల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు బుచ్చి రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ఆకుల బాబు, వార్డు ప్రెసిడెంట్లు కామేష్, సోమరాజు, నాయకులు బాబీ, శివ కుమార్, వంశి, యోగి, భూషణ్, సూర్య, అశోక్, గోపాల్, సుబ్బమ్మ, హేమలత, శ్రీను, సంతోష్, లక్ష్మా రెడ్డి, స్థానిక నాయకులు, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి సర్కిల్ ప్రాంతంలో మంచినీటి సమస్యను నివారించేందుకు చర్యలు తీసుకోవాలి: అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ' మర్రి '

**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఎక్కడ కూడా మంచినీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వాటర్ వర్క్స్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలోనే వేసవి తీవ్ర రూపం దాల్చిందని మే నెల నాటికి పరిస్థితి ఇంకా విపరీతంగా ఉంటుందని అందుకు అనుగుణంగా అధికారులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీటి సమస్యను పరిష్కరించాలని అయినా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్ ,డి జి ఎం ఆశ్రిత , మేనేజర్ నవీన్ ,కార్పొరేటర్ సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఎన్ జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగరావు, వంశీ, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

